**The Sakshi, Dt.08.08.2018**

# ఐఐటీకి ఆదరణ
# సీనియర్ ఐఐటీ క్లబ్ సభ్యత్వం ధ్యేయం

● భువనేశ్వర్ డైరెక్టర్ ఆర్.వి.రాజ్‌కుమార్



**ఐఐటీలో కొత్త విద్యార్థులు**

**భువనేశ్వర్:** స్థానిక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఏటా విద్యార్థుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఏడాది కోర్సుల అడ్మిషన్లు ముగిశాయి. గతం కంటే ఈ ఏడాది అధిక సంఖ్యలో మేధావంతులు ఈ సంస్థలో చేరడంపట్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజకుమార్ తెలిపారు. విద్యార్థుల్ని ఆకట్టుకుని సీనియర్ ఐఐటీ క్లబ్‌లో సభ్యత్వం సా, దించడం ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశ పెట్టిన ఎమ్.టెక్. (కంప్యూటరు సైన్స్ అండ్ ఇంజినీరింగ్) కోర్సులో విద్యార్థులు చేరడం విశేషమని పేర్కొన్నారు. ఈ కోర్సులో సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ అండ్ డేటా ఎనలి టిక్స్ అండ్ మెషీన్ ఇంటెలిజెన్స్ అంశాలు ప్రా ధాన్య సబ్జెక్టులుగా బోధిస్తారు.

**పూర్తయిన అడ్మిషన్లు**

స్థానిక ఐఐటీలో 6 బీటెక్, 9 డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్, 5 ఎంఎస్సీ, 11 ఎమ్‌టెక్ కోర్సులతో 7 స్కూళ్లలో పీహెచ్‌డీ నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులో 2018–19 విద్యా సంవత్సరానికి గత నెల 20, 25 తేదీల్లో అడ్మిషన్లు పూర్త య్యాయి. 369 బీటెక్ కోర్సు సీట్లలో అత్యధికంగా 354 సీట్లు భర్తీ అయ్యాయి. ఎంఎస్సీ కోర్సు 95 సీట్లలో 75 మంది చేరారు. 160 ఎమ్‌టెక్ కోర్సు సీట్లలో 156 మంది విద్యార్థులు చేరడం విశేషం. పీహెచ్‌డీ కోర్సుల్లో కొత్తగా 58 విద్యార్థులు చేరారు.

ఈ ఏడాది ఎం ఎస్సీ, ఎమ్‌టెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో విద్యార్థుల చే రిక గణనీయంగా పెరిగింది. ఈ విభాగాల్లో అడ్మిషన్లు క్రమంగా 7 శాతం, 15 శాతం, 95 శాతం ఆ ,దిక్యత నమోదైంది. బాలికల్ని ఉన్నత విద్యపట్ల ఆసక్తి పెంపొందించేందుకు ప్రోత్సాహక (సూపర్ న్యూమరీ) కోటా కింద 19 మంది బాలికలు చేరారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Wed, 08 August 2018
epaper.sakshi.com/c/31029622